www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 22 సెప్టెంబర్ 2024



తిరుపతి ఇన్‌ఛార్జి ఆర్‌డిఓగా రవి శంకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి రెవిన్యూ డివిజన్ ఇంచార్జ్ అధికారిగా రవి శంకర్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ ఆర్డీవోగా పనిచేసిన నిశాంత్‌రెడ్డిని పెట్రోల్ బంక్ ఎన్వోసీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులు ఆయనపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు అందులో భాగంగా తిరుపతి ఆర్డీవోగా పనిచేసిన నిశాంత్ రెడ్డిని శుక్రవారం సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు తెలిసింది. తిరుపతి కొత్త ఆర్డిఓ గా నియమించే వరకు శ్రీకాళహస్తి ఆర్డిఓ గా పనిచేస్తున్న రవిశంకర్ రెడ్డిని తిరుపతి ఇన్చార్జి ఆర్టీవో గా నియమించారు.

నివాళి అర్పిస్తూ...

విద్యార్థులకు ఆదర్శం ఏచూరి

సీతారాం సంస్మరణ సభలో అరుణ్

ప్రజాశక్తి - క్యాంపస్

సీతారాం ఏచూరి జీవితం ప్రతి విద్యార్థికీ ఆదర్శమని ఎస్ఎఫ్ఐ అఖిల భారత మాజీ అధ్యక్షులు అరుణ్‌కుమార్ అన్నారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఎస్ఎఫ్ఐ క్యాంపస్ అధ్యక్షులు నరేంద్ర అధ్యక్షతన సెనెట్ హాలులో సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన అరుణ్‌కుమార్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి సిబిఎస్ఇ పరీక్షల్లో దేశంలోనే మొదటిస్థానం సాధించారని, జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీలో ఎంఎ ఎకనామిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించారన్నారు. ఆయన అనేక పుస్తకాలు రచించారని తెలిపారు. విద్యలో వచ్చిన నయా ఉదారవాద, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా విద్యార్థి దశ నుంచే ఉద్యమించారన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశ్వ విద్యాలయాల్లో ప్రశ్నించే విద్యార్థులను 'ఉప' చట్టం పేరుతో జైలుకు పంపుతుందని, నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకొచ్చిందన్నారు. దేశంలో విద్యను వ్యాపారీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణ చేస్తుందన్నారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతినాయుడు మాట్లాడుతూ సీతారాం ఏచూరి పార్లమెంట్ లోపల, బయట ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించారన్నారు. 2017లో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వచ్చిందన్నారు. ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు వందవాసి నాగరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి కందారపు మురళి మాట్లాడుతూ 'జై తెలంగాణా' ఉద్యమకాలంలో హైదరాబాద్‌లోచదువుతున్న ఏచూరిని చదువు రీత్యా ఢిల్లీకి పంపారని, అక్కడే ఏచూరికి వామపక్ష భావజాలం పరిచయం అయ్యిందన్నారు. వామపక్ష భావజాలం కోసం చివరి వరకూ పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధవ్‌కృష్ణ, జయచంద్ర, సాయిలక్ష్మి, అక్బర్, వినోద్, అశోక్, వీరేష్, సుష్మిత, బాల, తేజ, మధు, గణేష్, హర్షద్ పాల్గొన్నారు.

విశ్వ విద్యాలయాలు దేశ ప్రగతికి చిహ్నాలు

ప్రజాశక్తి - క్యాంపస్

విశ్వవిద్యాలయాలు దేశ ప్రగతికి చిహ్నాలని, మేధావులను సమాజానికి అందించే వేదికలని తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం 70వసంతాల వేడుక శనివారం వర్సిటీలోని విద్యార్థి సంక్షేమ, సాంస్కృతిక విభాగాధ్వర్యంలో సెనేట్ హాల్ వేదికగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తాను ఎస్వీయూ నుంచే ఉన్నత విద్యను అభ్యసించానని, ఎమ్మెల్సీగా వర్సిటీ వ్యవస్థాపక దినోత్సవానికి ముఖ్య అతిథిగా రావడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సహకారంతో వర్సిటీ అభివద్ధికి కషి చేస్తామన్నారు. ఇన్చార్జి వీసీ ఆచార్య అప్పారావు మాట్లాడుతూ దేశానికి ఎంతోమంది రాజకీయ, పారిశ్రామిక, సామాజిక, ఆర్థిక వేత్తలను అందించిన ఘనత ఎస్వీయూకే దక్కుతుందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు మాట్లాడుతూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తమ వర్సిటీ విద్యార్థులు ఉన్నతంగా రాణిస్తున్నారని సంతోషం వెలిబుచ్చారు. సీడీసీ డీన్ ఆచార్య చంద్రాయుడు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత ఆశయాలను నిర్దేశించుకుని లక్ష్యసాధన కోసం కషి చేయాలని పిలుపునిచ్చారు. వర్సిటీ విద్యార్థి సంక్షేమ, సాంస్కతిక విభాగం డైరెక్టర్ ఆచార్య బీవీ మురళీధర్ మాట్లాడుతూ విభాగాధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. విభాగం కో-ఆర్డినేటర్లు డాక్టర్ వివేక్, డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సజనాత్మకతను వెలికితీసేలా మరిన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రముఖ రచయిత డాక్టర్ వీఆర్ రాసాని రచించిన 'కపిరి' నవలను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు.

ఘనంగా ఎస్వీయూ 70వసంతాల వేడుక

ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో 10వేల మొక్కలు : ఆరణి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి బాలాజికాలనీ టౌన్ క్లబ్ నుండి నాలుగుకాళ్ల మండపం వరకు లయన్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మెగా ట్రీ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లయన్స్ ఇంటర్నేషనల్ సేవా సంస్థ దేశవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగా చిత్తూర్, తిరుపతి జిల్లాలో లయన్స్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో 10 వేల మొక్కలు నాటి పెంపొందించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేసేందుకు నడుం కట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅధిదిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విచ్చేసారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కష్ణప్రసాద్, బుల్లెట్ రమణ , కార్పొరేటర్ నరసింహాచారి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కమిషనర్ మౌర్య

పరిసరాల పరిశుభ్రతతో పాటు, పచ్చదనం పెంపొందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం సీతమ్మ నగర్ మాస్టర్ ప్లాన్ రోడ్ లో సామూహిక మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా సంఘాల మహిళలతో కలిసి కమిషనర్ మౌర్య మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా 15 రోజులు పాటు గాంధీ జయంతి వరకు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే మొక్కలు నాటడం, పరిసరాలు పరిశుభ్రం చేయడం, వేస్ట్ టు వండర్ ఆర్ట్, పలు ప్రాంతాల్లో పెయింటింగ్ వేయించడం కొన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇకపై ప్లాస్టిక్ విక్రయాలు చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఉద్యానవన శాఖాధికారి హరికష్ణ, శానిటరీ సూపర్‌వైజర్ చెంచయ్య పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర విద్యాలయంలో ప్రతి మూడవ శనివారం జరిగే కార్యక్రమంలోభాగంగా "పరిశుభ్రత–పచ్చదనం", కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమైన "స్వచ్ఛత హై సేవ"లో భాగంగా ఎస్వీయూలో వివిధ ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ బ్యూరో, ఇంజనీరింగ్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని వర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు కామర్స్ బిల్డింగ్, లైబ్రరీ ముందు చెట్లను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో ప్రకతి విపత్తులను తట్టుకోవాలన్నా, ప్రకతిలోని సమస్త జీవరాశికి సమ జీవన న్యాయం చేయాలన్నా, గణనీయంగా తగ్గిన చెట్లను అదే స్థాయిలో మనం పెంచాల్సిన అవసరం మనపై వుందని, దీనిని విద్యార్థులు, సమాజంలో ఉన్న పౌరులు బాధ్యతగా చేపట్టాలని కోరారు.

ప్రయివేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోండి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రయివేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం వారు శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరిని కలిసి నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూళ్లపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు చుట్టు గురవయ్య మాట్లాడుతూ పట్టణంలో నడుపుతున్న పలు ప్రైవేటు స్కూళ్లలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆదివారాలు తరగతులు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తద్వారా విద్యార్థులు స్వేచ్ఛను హరించడంతో పాటు మానసిక వేదనకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రైవేటు యాజమాన్యాలకు ఫీజులు, ర్యాంకులు తప్ప విద్యార్థుల ఆరోగ్యం, మౌలిక అవసరాలపై దష్టి సారించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గంగాధర్, శశి, ముని గణేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గురజాడ ..మా అడుగు జాడ

ప్రజాశక్తి - రేణిగుంట, యంత్రాంగం

తిరుపతిలో వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 20 పాఠశాలల్లో గురజాడ జయంతి నిర్వహించినట్లు కన్వీనర్ ఎం.నాగార్జున తెలిపారు. రేణిగుంటలో దేశభక్తి సామూహిక గీతాలాపనతో పాఠశాలల్లో, కళాశాలల్లో 163వ గురజాడ జయంతిని జనవిజ్ఞాన వేదిక, సాహితీ స్రవంతి సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురజాడ మా అడుగుజాడ అని నినదించారు. కెఆర్‌సి కాలేజీ, రేణిగుంట బాలికల, బాలల, గుత్తివారిపల్లి, అనాసామిపల్లి, గాజులమండ్యం, కరకంబాడి, తారకరామనగర్ హైస్కూళ్లలో జనవిజ్ఞాన వేదిక మండల కార్యదర్శి కుప్పస్వామి, సాహితీ స్రవంతి కన్వీనర్ ఓ.వెంకటరమణ ప్రసంగిస్తూ 'సమస్యల పరిష్కారానికి గురజాడ రచనలు అవసరం' అని అన్నారు. కొంతమంది సృష్టించే మత విద్వేష భావాల ప్రభావంతో మారణహోమం జరుగుతున్న నేడు గురజాడ మతసామరస్య గీతాన్ని ఆలపించి సమైక్యతను చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విష్ణువర్ధనం, మునిరెడ్డి, పురుషోత్తం, ముత్యాలరెడ్డి, ఆమూరి సుబ్రమణ్యం, నరసింహులు, శ్రీదేవి, మోహననాయుడు, నీలకంఠం, ఈశ్వరి గోపాల్‌రెడ్డి, అల్లాబక్ష్, సుజాతమ్మ పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగలో..

పుత్తూరు టౌన్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ వి.వీరయ్య మాట్లాడుతూ గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సామాజిక మార్పును, తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడని అన్నారు. తెలుగు అధ్యాపకులు మన్యం నరసింహులు, వాణీశ్రీ, పి.హరిబాబు, ఎ.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బిఎన్ కండ్రిగ మండలం కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రూపేష్‌కుమార్ ఆధ్వర్యంలో గురజాడ చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు యువశ్రీ మురళి పాల్గొన్నారు. ఆధునిక భాషకు అడుగుజాడగా, సమాజంలోని మూఢ విశ్వాసాలు, మూఢ నమ్మకాలపై తన రచనా వ్యాసంగం చేశారని నేటి తరానికి గురజాడ రచనలతో స్ఫూర్తినిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్నాధం,దాసు విద్యార్థులు పాల్గొన్నారు.

రేణిగుంటలో..

శ్రీకాళహస్తి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల తెలుగు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. రాజశేఖర్ ఆనాటి సమాజంలోని దురాచారాలు ముఖ్యంగా కన్యాశుల్కం, వేశ్యాలోలత్వం గురించి ప్రస్తావించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ దీన్ దయాల్ భాష గురించి ప్రస్తావించారు. ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ మాలతి గేబ్రీయల్ గురజాడ సంస్కరణల గురించి ప్రస్తావించారు. తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పి కుమార్ నీరజ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ సాయి వందన, నరసింహారావు, విద్యార్థులు పాల్గొన్నారు

నూతన ఆటో స్టాండ్ ఏర్పాటు

ప్రజాశక్తి-సూళ్లూరుపేట

ఆర్టీసి బస్టాండు చర్చ్ సెంటరులో శ్రీధనమల్లి, కల్లూరు,కటాపల్లి గ్రామాలకు సిఐటియు అనుబంధ సంస్థగా నూతన ఆటోస్టాండు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా భవన నిర్మాణ కార్మిక అధ్యక్షులు యస్.అల్లెయ్య జెండాను ఆవిష్కరించారు. సిఐటియు కార్యదర్శి కె.లక్మయ్య మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు కలసికట్టుగా ఉండలన్నారు. ప్రభుత్వము సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్, పద్మనాభయ్య, మునెయ్య, కరీము తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులుగా వీరరాఘవులు, సెక్రటరీగా వెంకటేష్‌ను ఎన్నుకున్నారు.

3న ఖాళీ టిన్‌ల విక్రయానికి సీల్డ్ టెండర్లు

తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాల్లో నెయ్యి, నూనె, జీడిపప్పు ప్యాకింగ్‌కు వినియోగించిన ఖాళి టిన్‌లు రేటు కాంట్రాక్టు కింద సీల్డ్ టెండర్లను టీటీడీ ఆహ్వానిస్తోంది. టీటీడీ వినియోగించిన ఖాళి టిన్‌లు 2025 మార్చి వరకు సేకరించవచ్చు. తిరుపతిలోని హరేకష్ణ రోడ్డులో గల మార్కెటింగ్ (వేలం) కార్యాలయంలో సీల్డ్ టెండర్లు అక్టోబరు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలలోపు అందజేయవలెను. ఇతర వివరాలకు మార్కెటింగ్ (వేలం) కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో సంప్రదించగలరు.

'మనోబంధు' ఫౌండేషన్ అంబులెన్స్ సేవలు ప్రారంభం

తిరుపతి సిటీ : రోడ్లపై ఎవ్వరైనా మతిస్థిమితం లేకుండా సంచరిస్తున్న వారి కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అంబులెన్సు సేవలను శనివారం తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ అంబులెన్స్ సేవల నిర్వాహకుడైన రామకృష్ణమ రాజు ను అభినందిస్తూ వారి కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు సహకరించి తమవంతుగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మనో బంధు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకలు రామకృష్ణమ రాజు మాట్లాడుతూ మానసిక స్థితి లేని వారు ఎక్కడ కనిపించినా తమకు 9 2 4 6 5 6 3 7 3 8 , 9866887299 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాలలో 250 మంది మానసిక రోగులైన వారిని ఆరోగ్య వంతులుగా మార్చి, వారి కుటుంబాల చెంతకు చేర్చామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, ట్రాఫిక్ డిఎస్పి రామకష్ణచారి, సిఐలు, మనోబంధు ఫౌండేషన్ సభ్యులు ఆర్పిఐ అంజయ్య, జర్నలిస్ట్ అరవ జయపాల్, కవి రచయిత గోవిందు పాల్గొన్నారు.

వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎస్‌పి

రాయల చెరువు కట్టపై చేపల వ్యాపారులకు షెడ్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలో ఎన్నికల ప్రచార సమయంలో రాయలచెరువు కట్టపై చేపల వ్యాపారం చేసుకుంటున్న కొందరు మహిళలు వర్షంలో తడుస్తూ నిలువు నీడ లేక ఇబ్బందులు పడుతుండడం గమనించిన ఎంఎల్ఎ పులివర్తి నాని షెడ్లు ఏర్పాటుకు స్థలాన్ని శనివారం పరిశీలించారు. పనులు ప్రారంభించి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. రాయలచెరువును పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులను కేటాయించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎం తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ కేశవ నాయుడు, సి జనార్దన్ చౌదరి, నరసింహారెడ్డి ఉన్నారు.

29, 30 తేదీల్లో డబుల్ డెక్కర్ రద్దు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఒడిసాలోని బాలసోర్ వద్ద జరిగిన ఘోర ప్రమాదంలో 300మందికి పైగా ప్రయాణికులు మత్యువాత పడిన సంగతి తెలిసిందే. అటువంటి దుర్ఘటనలు తిరిగి జరగకూడదనే ఉద్దేశంతో భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా సిగ్నలింగ్ వ్యవస్థను ఆధునీకరిస్తోంది. పనులకు ఆటంకాలేర్పడతాయనే ఉద్దేశంతో కొన్నిరైళ్లను రద్దుచేయడం, మరికొన్నింటిని దారిమళ్లించి తిప్పడంలాంటివి చేస్తున్నారు. తాజాగా ఈనెల 29వ తేదీ నుంచి వచ్చేనెల ఒకటోతేదీ వరకు కొన్ని రైళ్లను రద్దు చేశారు. ఈనెల 29న తిరుపతి–విశాఖపట్నం డబుల్ డెక్కర్, ఈనెల 30న విశాఖపట్నం–తిరుపతి డబుల్ డెక్కర్ రద్దు చేశారు.

రెండు ప్రత్యేక రైళ్లు పొడిగింపు

దసరా, దీపావళి, ఛత్ పండుగ సీజన్లో ప్రయాణీకుల అదనపు రద్దీని క్లియర్ చేయడానికి సికింద్రాబాద్–కొల్లం– సికింద్రాబాద్ ప్రత్యేక రైళ్లను నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. తిరుపతి నుండి బయలుదేరే తిరుపతి–శ్రీకాకుళం స్పెషల్ ఎక్స్ప్రెస్ (07442) రైలు అక్టోబర్ 6 నుండి నవంబర్ 10 వరకు (ఆదివారాలు) అందుబాటులో ఉంటుంది. తిరుపతిలో ప్రతి ఆదివారం సాయంత్రం 5.10 గంటలకు బయలుదేరుతుంది. ఇది మరుసటి రోజు ఉదయం 7.55 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. తిరుపతి, శ్రీకాకుళం రోడ్ స్టేషన్ల మధ్య రేణిగుంట, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, తదుపరి ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, అనకాపల్లి, వ్యాసం దువ్వాడ, పెందుర్తి, కొత్తవలస, విజయనగరం, చీపురుపల్లి స్టాప్లు ఉంటాయి. ఈ రైలుకు సెకెండ్ ఏసీ– 1, థర్డ్ ఏసీ– 2, స్లీపర్ క్లాస్– 13, జనరల్ సెకండ్ క్లాస్– 6, సెకండ్ క్లాస్ లగేజ్ కమ్ సిట్టింగ్ కోచ్, దివ్యాంగు– 2 కోచ్లు ఉంటాయి. సేవలను ప్రజల వినియోగించుకోవాలని రైల్వే అధికారులు పేర్కొన్నారు

ధాన్యం ధరలు పతనం

పత్తాలేని కొనుగోలు కేంద్రాలు

ప్రజాశక్తి - డక్కిలి

రైతులు అభివద్ధి నిచ్చెనలో అట్టడుగున ఉండటమే కాకుండా, దాదాపు ప్రతిఏటా నష్టాలను చవిచూస్తున్నారు. వ్యవసాయ మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు ప్రభుత్వాలు రైతులను వదిలేశాయి. శాశ్వత పేదరికం నుంచి రైతులను బయట పడేయడానికి ఉన్న ఏకైక ఆమోదయోగ్యమైన మార్గం – కనీసమద్దతు ధరకు హామీ ఇచ్చే చట్టాన్ని తేవడమే..! ఈ ఏడాది మొదట్లో ఆశాజనకంగా ఉన్న ధాన్యం ధరలు బ్రోకర్ల సిండికేట్ దెబ్బతో పతనమయ్యాయి. రెండునెలల వ్యవధిలో ధాన్యం బ్రోకర్లు సిండికేట్‌గా మారి బయటి రాష్ట్రాల్లో ధరలు బాగున్నప్పటికీ మిల్లర్లు ధాన్యాన్ని అడగడం లేదంటూ చేతులెత్తేశారని రైతులు ఆరోపిస్తున్నారు. ధాన్యం ధరలు పడిపోయాయని ప్రచారం సాగిస్తున్నా రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తూ మిన్నుకోవడం తప్పఏమి చేయలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మెట్ట ప్రాంతమైన వెంకటగిరి నియోజకవర్గంలో వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి ప్రాంతాల్లో రైతులు ఈ ఖరీఫ్ సీజన్లో కేఎన్ఎమ్ సన్నాలు, నెల్లూరు జిలకర్లు, 1010 ధాన్యాన్ని సాగు చేశారు. కోతలు చివరి దశకు చేరుకోవడంతో పాటు దిగుబడి అంతంత మాత్రంగానే ఉండడంతో దిగాలుగా వున్న రైతులు ధాన్యం ధరలు పడిపోయాయంటూ ప్రచారం ఊపందుకోవడంతో హతాశు లయ్యారు. మొదట్లో 1010 రకం బస్తా రూ.1400ల, కేఎన్ఎం సన్నాలు నెల్లూరు మసూరాలు (బస్తా 75 కేజీలు) రూ.1800ల వరకు ధర పలికింది. ఆ రేటుకు కూడా ధాన్యం అడిగే నాథుడేలేడని బ్రోకర్లు ప్రచారం చేస్తూ ప్రస్తుతం కేఎన్ఎం, నెల్లూరు జిలకర మసూర రకం ధాన్యం బస్తా (80 కేజీలు) రూ.1500లకు ధర తగ్గించేశారు.

ధాన్యం నిల్వ చేసుకున్న రైతులు దిగాలు

ఈ ఏడాది రబీ సీజన్లో సాగుచేసి పండించిన వరి ధాన్యం షుగర్‌లెస్ రకం ధాన్యంను ఆగస్టు వరకు నిల్వ చేసుకుంటే బస్తా రూ.2500 నుంచి 3000ల లోపు పొందవచ్చునని ఆశపడిన రైతాంగం ఆశలు నీరుగారిపోయాయి. ఈ ఏడాది మార్చిలో షుగర్ లెస్ ధాన్యం బస్తా రూ.2వేల వరకు పలికినా అమ్ముకోకుండా మరింత రేటు వస్తే అప్పుల ఊబి నుంచి బయటపడవచ్చునన్న ఆశతో ఎండబెట్టి ఎంతోమంది రైతులు వ్యయ, ప్రయాసలకు ఓర్చి నిలువ చేసుకున్నారు. చెన్నైలోని రెడ్‌హిల్స్, కర్ణాటకలోని తుంకూరు ప్రాంతాల్లో ధాన్యానికి మంచి ధర వున్నప్పటికీ రైతుల వద్ద ధాన్యం నిల్వలను ఆసరాగా చేసుకొని బ్రోకర్లు సిండికేట్‌గా మారి ధరలను తగ్గించేశారు. ప్రస్తుతం ఆ రకం ధాన్యం బస్తా రూ. 2150 నుంచి రూ.2200ల వరకు మాత్రమే అడుగుతుండడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. రెండు నెలల కాలంలో క్రమంగా ధరలు పడిపోవడంతో రైతులు చేసేదిలేక నిల్వ ఉన్న ధాన్యాన్ని అందినకాడికి విక్రయించేందుకు సిద్ధమవుతున్నారు. గత రెండేళ్లుగా దిగుబడులు బాగుండడం, మంచి ధరలు పలకడం చూసి ఎన్నో ఆశలు పెట్టుకున్న రైతులు ఒక్కసారిగా ధరలు పడిపోవడంతో దిక్కుతోచని స్థితికి చేరుకుంటున్నారు.

ప్రభుత్వం పగబట్టింది

కే.హరినాథ్ రెడ్డి, రైతు, వెంకటగిరి



ఈ ఏడాది రైతులపై ప్రకతి ప్రకోపంతోపాటు, ప్రభుత్వం పగబట్టినట్లుగా కనీస మద్దతు ధర దక్కేలా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టలేదు. వాతావరణంలో మార్పులు వలన ఎకరాకు 40 నుంచి 50 బస్తాల దిగుబడి వచ్చే పొలాల్లో ఈఏడాది ఎకరాకు 20 నుంచి 25 బస్తాల లోపే దిగుబడులు వచ్చాయి. గత రెండు మూడేళ్లుగా కనీస మద్దతు ధరకు మించి ధరలు పలికాయి. ఈ ఏడాది కనీస మద్దతు ధరకు కూడా వ్యాపారులు అడగకపోయినా ప్రభుత్వం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టకపోయడంలో ఆంతర్యం అంతుపట్టడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలి.

'ఆదిమూలం' కేసు... హైకోర్టులో 'క్లోజ్'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

ప్రజాదృష్టి

తనపై లైంగిక వేధింపులకు ఎంఎల్ఎ ఆదిమూలం పాల్పడ్డారని, ప్రైవేట్ వీడియోలతో సహ మీడియాను ఆశ్రయించిన బాధితురాలు.. నెలరోజులు తిరక్కుండానే కేసును వెనక్కి తీసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అప్పుడు ఎవరి ప్రమేయంతో ప్రెస్‌మీట్ పెట్టారో, ఇప్పుడు ఎవరి ఒత్తిడి మేరకు కేసును వెనక్కి తీసుకున్నారో అంతా రహస్యమే. ఏమైతేనేం ఆదిమూలం కేసు హైకోర్టులో కోజ్ అయ్యింది. ఇక అధికార పార్టీ సస్పెన్షన్ ఎత్తివేయడమే తరువాయి.

సత్యవేడు ఎంఎల్ఏ ఆదిమూలం తనను బెదిరించి లొంగదీసుకుని, లైంగికంగా వేధించారని, అదే నియోజకవర్గానికి చెందిన టిడిపి మహిళా నాయకురాలు వరలక్ష్మి హైదరాబాదు కేంద్రంగా మీడియా ముందు విమర్శలు చేశారు. దానికి వీడియో క్లిప్పింగ్‌లతో కూడిన ఆధారాలను మీడియాకు అందించారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో తనను మూడు సార్లు లైంగికంగా వేధించారని, ఈ విషయాన్ని బయటకుచెబితే తన భర్త, పిల్లలను చంపుతానని బెదిరించారని ఆరోపించారు. దీనిపై స్పందించిన టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదే రోజు సాయంత్రం ఎంఎల్ఏ ఆదిమూలాన్ని సస్పెండ్ చేస్తూ రాష్ట్ర పార్టీ చేత ఉత్తర్వులు జారీ చేయించారు. బాధితురాలు స్వయంగా ఫిర్యాదు ఇవ్వకపోయినా మీడియా కథనాలు ఆధారంగా పోలీసులు సుమోటాగా కేసు నమోదు చేశారు. ఐద్వా ఆధ్వర్యంలో ఆదిమూలంను అరెస్టు చేయాలంటూ నిరసన తెలిపారు. మరో పక్క ఎస్‌సి రిజర్వుడు నియోజకవర్గమైన సత్యవేడులోని దళిత సంఘాల నాయకులు నియోకవర్గ వ్యాప్తంగా ఎంఎల్ఏకి మద్దతుగా నిరసనలు వ్యక్తం చేశారు. నియోజకవర్గ ఇన్‌చార్జీ ఉద్దేశపూర్వంగానే ఎంఎల్ఏని ఈ కేసులో ఇరికించారని ఆరోపించారు. ఎంఎల్ఏ సైతం తనపై హనీ ట్రాప్ జరిగిందని, బాధితుల ఫిర్యాదు లేకుండానే పోలీసులు తప్పుడు కేసు పెట్టారని రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. ఇక్కడే అసలు కథ ప్రారంభమైంది. కేసు నమోదుకు బాధితురాలు వెనకడుగు వేశారు. వైద్య పరీక్షలకు సైతం నిరాకరించారు. ఎట్టకేలకు పోలీసులు ఒత్తిడి చేయడంతో ఓ రోజు తిరుపతిలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలకు వచ్చిన, వైద్య పరీక్షలకు సహకరించికపోవడం గమనార్హం. ఇంతలో అధికార పార్టీ పెద్దలు, నియోజకవర్గ నాయకులు రాజీకి ప్రయత్నాలు ప్రారంభించారు. ఎట్టకేలకు బాధితురాలు రాజీ మార్గానికి అంగీకరించారు. క్వాష్ పిటిషన్ విచారణలో బాధితురాలు వరలక్ష్మి ఇంప్లీడ్ అయ్యి తాము రాజీకి వచ్చామని, కేసు అవసరం లేదని చెప్పారు. దీంతో హైకోర్టు ఈ కేసును కొట్టి వేస్తూ నిర్ణయం తీసుకుంది. ఎలాంటి ప్రాథమిక విచారణ లేకుండా ఆరోపణల్లో నిజానిజాలు చూడకుండా పోలీసులు కేసు నమోదు చేశారని ఆదిమూలం పిటిషన్‌లో పేర్కొన్నారు. జులై, ఆగస్టు నెలల్లో ఘటన జరిగితే ఇంత ఆలస్యంగా బయట పెట్టడం వెనుక కుట్ర దాగుందన్నది ఆదిమూలం ఆరోపణ.

దారి మార్చిన కంకర లారీలు

- గ్రామీణ రోడ్లు ధ్వంసం
- నిద్రావస్థలో అధికారులు
- గ్రామస్తుల ఆందోళన

ప్రజాశక్తి - సత్యవేడు: తమిళనాడు పోలీసుల నిఘాతో కంకర టిప్పర్ లారీలు దారి మార్చుకున్నాయి. ఆంధ్ర రాష్ట్ర గ్రామీణ రోడ్లు మీదుగా భారీ బరువు కలిగిన లారీలు వాయువేగంతో దూసుకు వెళుతుండడంతో రోడ్లు ధ్వంసం అవు తున్నాయి. దీంతో గ్రామీణులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు, రవాణా శాఖాధికారులు వీటిపై ఏమాత్రం స్పందించడంలేదని గ్రామీణులు వాపోతున్నారు. యథేచ్ఛగా తరలి వెళుతున్న భారీ బరువు కలిగిన కంకర లారీల రాకపోకలను నియంత్రించి గ్రామీణ రోడ్లు ధ్వంసం కాకుండా చర్యలు చేపట్టాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సత్యవేడు మండలం చమర్త కండ్రిగ, పివిపురం క్వారీల నుంచి కంకర తరలించే టిప్పర్ లారీలు దారి మళ్లింది. ఫలితంగా పలువురు గ్రామస్తులు వాటి వేగానికి తమ గ్రామాల రోడ్లు ధ్వంసం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు లో పోలీసులు నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుండడంతో ఈ కంకర లారీలు గ్రామాల రహదారుల మీదుగా తమిళనాడు కు దూసుకుపోతున్నాయి. గతంలో ఈ కంకర టిప్పర్ లారీలు పివిపురం, చిన్న పాండూరు, రాళ్ల కుప్పం మీదుగా సత్యవేడు నుంచి తమిళనాడులోని కవర పేటకు వెళ్లేవి. తమిళనాడులో పోలీస్ అధికారులు, రవాణా శాఖ అధికారులు ప్రస్తుతం చాలా కఠినంగా వ్యవహరిస్తు న్నారు. ఈ కారణంగా సెస్సు భరించలేమని, అసలే అధిక లోడ్లు, పట్టుకుంటే మూడింతల అపరాధం తప్పదని క్వారీ లారీల యజమానులు భావిస్తున్నారు. దీంతో రాళ్ల కుప్పం మీదుగా పెద్ద ఈటిపాకం హరిజనవాడ, శ్రీ సిటీ, కొల్లడం రోడ్డు మీదుగా గొల్లపాలెం నుంచి పొందవాకం మీదుగా టిప్పర్ లారీలు మితిమీరిన బరువు కలిగిన కంకర, కంకర దువ్వ లను తరలిస్తున్నారు. ఈ కారణంగా రాళ్లకుప్పం, పెద్ద ఈటీ పాకం హరిజనవాడ, కొత్త శ్రీ సిటీ రోడ్డు కొల్లడం, గొల్లపాలెం రోడ్లు ధ్వంసమై పగుళ్లు ఏర్పడుతున్నాయి.

భారీ కంకర వాహనాల రాకపోకలతో ధ్వంసమైన గ్రామీణ రహదారి

మూడేళ్లుగా ఈ రోడ్లకు మరమ్మతులు లేకపోవడం, తాజాగా ఈ టిప్పర్ లారీల తాకిడి వల్ల ఈ రోడ్డు పూర్తిగా అధ్వాన స్థితికి చేరుకున్నాయి. పరిమితికి మించి కంకర రాళ్లను టిప్పర్ లారీలలో లోడ్ చేసుకుని వాయువేగంతో దూసుకు వెళుతుండడంతో కంకర రాళ్లు ఎగిరి వెనుక వెళుతున్న ప్రయాణికులపై, వాహనదారులపై పడి ప్రమాదాలు చోటు చేసుకునే ప్రమాదాలు వున్నాయి. ఎలాంటి పైకప్పు లేకుండా సురక్షిత రవాణా చేయకపోవడం ఏమిటని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధ్యత ఎవరిదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. వెంటనే రోడ్లు భవనాల శాఖ అధికారులు, పుత్తూరు ఆర్టీవో (రవాణా శాఖ అధికారులు, మైనింగ్ శాఖ అధికారులు)స్పందించి యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. వెంటనే చర్యలు చేపట్టకపోతే పెద్ద ఎత్తున ధర్నా చేపట్టి టిప్పర్ లారీలు అడ్డుకుంటామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

క్రైం న్యూస్

చాక్లెట్ల ముసుగులో గంజాయి విక్రయం
నిందితుడు అరెస్ట్

పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: కిరాయి దుకాణంలో చాక్లెట్ ముసుగులో గంజాయి విక్రయిస్తున్న ఓ నిందితుడిని అదుపులో తీసుకున్నట్లు వెస్ట్ సిఐ రామకృష్ణ తెలిపారు. స్థానిక వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి రూరల్ గాంధీ పురం పంచాయతీకి చెందిన బవర్ లాల్ తులసీరామ్ (42) తిరుపతిలోని కటికిరంగడి వీధిలో ప్రవీణ్ షాప్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. అందులో చిన్న చిన్న చాకెట్ల లో గోళీలు రూపంలో గంజాయి మిశ్రమం కలిగి ఉన్న పదార్థాలు ఉంచి విక్రయించేవాడు. పోలీసులకు అందిన సమాచారంతో దుకాణంపై దాడి చేశారు. అతని వద్ద సుమారు రూ.86,350 విలువ గల 3,200 గంజాయి మిశ్రమాలను కలిగి ఉన్న చాక్లెట్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసు ఛేదనలో, నిందితుడిని అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన తిరుపతి వెస్ట్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ బాలకృష్ణయ్య, ఏఎస్ఐ షణ్ముగం, హెడ్ కానిస్టేబుళ్లు వెంకటేశ్వర రావు, రాము, కానిస్టేబుళ్లు గోపినాథ్, డిల్లేశ్వర్య రావును ఎస్‌పి ఎల్ సుబ్బరాయుడు అభినందించి, రివార్డులు ప్రకటించారు.

హెల్మెట్లు ధరించకుంటే జరిమానా: ఎస్ఐ

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని కెవిబిపురం ఎస్ఐ కె వీరాంజనేయులు పేర్కొన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ హెల్మెట్ లేని ద్విచక్ర వాహన దారులకు జరిమానా విధిస్తామన్నారు. ప్రమాదాల సమయంలో హెల్మెట్ ప్రాణరక్షణ కల్పిస్తుందన్నారు. త్రిబుల్ డ్రైవింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడపడం నిషేధమని, దీనిపై కేవిబిపురం మండలంలో వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ అవగాహన కల్పిస్తున్నామన్నారు. గంజాయి వాడకం, కోడి పందేలు, పేకాట వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలపై నిఘా పెట్టామన్నారు. వీటిపై సమాచారం వెంటనే తమకు తెలపాలని సూచించారు. ప్రత్యేకంగా సైబర్ క్రైమ్, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసపూరిత ప్రకటనలు, వల వేసే వారిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

హెచ్ఐవిపై అవగాహన

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని బోడెవాండ్లపల్లి హైస్కూలులో కోర్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కోర్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ సుమలత మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాప్తి, నివారణ మార్గాలు, జాగ్రత్తలు, వాటి లక్షణాలు గురించి విద్యార్థులకు వివరించారు. టిబి, సుఖ వ్యాధులు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించామన్నారు. ఎంఈఓ సతీష్ కుమార్ మాట్లాడుతూ కోర్ ఎన్జీవో సంస్థ మండలంలోని ప్రతి స్కూలు, కాలేజీల్లో కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోర్ సిబ్బంది తులసి, హెడ్మాస్టర్ శ్రీనివాసులు , విద్యార్థులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే నాని పర్యటన

ప్రజాశక్తి-చిన్నగొట్టిగల్లు: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి వంద రోజులు పూర్తయిన సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం' రూపంలో ముద్రించిన కరపత్రాలను స్థానిక నెల్లుట్లవారిపల్లిలో ఆదివారం పంపిణీచేసి ప్రచారం చేయనున్నామని ఈ కార్యక్రమానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని రానున్నారని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి శనివారం పేర్కొన్నారు. నెల్లుట్లవారిపల్లి సచివాలయంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి మండల కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు , అభిమానులు హాజరుకావాలని కోరారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: గర్భిణులు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేసుకోవాలని వైద్యాధికారి దివాకర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాస్పత్రిలో గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భి ణులు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకుంటే రక్తహీనత, ఎయిడ్స్ వంటి వ్యాధుల గురించి తెలుస్తుందన్నారు. దీంతో గర్భిణులు మందులు వాడితే శిశు వు ఆరోగ్యంగా, క్షేమంగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వాస్పత్రిలో ఇచ్చే మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముర్రుపాలతో వ్యాధి నిరోధకశక్తి: సిడిపివో

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పెద్ద పాలివేడు పంచాయతీలో శనివారం ఉదయం తల్లిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిశువు పుట్టిన గంటలోపే తల్లిపాలు తాగిస్తే రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, బిడ్డకు తల్లి పాలే శ్రేష్టమని, తల్లులు తప్పనిసరిగా బిడ్డలకు పాలు తాగించాలని ఐసిడిఎస్ సిడిపివో దేవకుమారి, సూపరువైజరు శిల్ప పేర్కొన్నారు. శనివారం మండలంలోని పెద్దపాలివేడులోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా తల్లిపాలు, పౌష్టికాహారంపై బాలింతలు, గర్భిణులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టైఫాయిడ్, కామెర్లు, తదితర వ్యాధులను నిర్మూలించే ఔషధ గుణాలు తల్లి పాలలో ఉన్నాయని, బిడ్డ బరువు పెరిగేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు.

28 న బహిరంగ వేలం పాట

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : ఈనెల 28 వ తేదీన గూడూరు పురపాలక సంఘం పరిధిలో కూరగాయల మార్కెట్ , మటన్ దుకాణంలో, చేపల మార్కెటు రోడు, మార్టిన్‌లోని దుకాణాల వారి వద్ద నుండి దినసరి రుసుం , చికెన్ దుకాణాల వారి వద్ద 2024-25 ఆర్థిక సంవత్సరం నిర్వహణకు ఈనెల 28 న తేదీన గూడూరు పురపాలక సంఘ కార్యాలయంలో వేలంపాట నిర్వహిస్తామని కమిషనర్ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. లీజు గడువు 2024, అక్టోబరు 1వ తేదీ నుండి 2025, మార్చి 31వ తేదీ వరకు ఉంటుందన్నారు.

ప్రజావేదిక గ్రామ సభకు స్థల పరిశీలన

గూడూరు టౌన్ : ఈ నెల 25వ తేదీన గూడూరు రెండవ పట్టణంలోని బీసీ కాలనీలో నిర్వహించనున్న ప్రజావేదిక గ్రామ సభ ఏర్పాటుకు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు శనివారం స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ హాజరు కానున్నారని తెలిపారు. అనంతరం సంక్షేమ పథకాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనారిటీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు, ఎండి అబ్దుల్ రహీం బిల్లు చెంచురామయ్య, శ్రీదేవి హరిబాబు లక్ష్మణ్ రావు అశోక్ నాయుడు రత్నం పాల్గొన్నారు.

తిరుమలలో నాకాబంది

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో: అక్టోబర 4 వ తేదీ నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో తిరుమలలో పోలీసులు నాకాబంది నిర్వహించారు. బాలాజీనగర్‌లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు కార్డులు లేని 15 మందిని బైండోవర్ చేసుకున్నారు. 32 వాహనాలను సీజ్ చేశారు. ఎస్‌పి సుబ్బరాయుడు ఆదేశాల మేరకు తిరుమలలో నిషేధిత వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తిరుమల అదనపు ఎస్‌పి రామకృష్ణ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో రైల్వే ఉద్యోగి మృతి

ప్రజాశక్తి- రేణిగుంట: రైల్వే స్టేషన్ విధులు నిర్వహిస్తుండగా విద్యుత్ షాక్ గురై రైల్వే ఉద్యోగి మృతి చెందిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. రేణిగుంట రైల్వే స్టేషన్‌కు చెందిన ఉద్యోగి భరత్ విద్యుత్ తీగల మరమ్మతుల పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు హై టెన్షన్ తీగలు తగిలి కుప్పకూలాడు. దీన్ని గమనించిన తోటి సిబ్బంది హుటాహుటిన అతడిని చికిత్స నిమిత్తం రైల్వే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే భరత్ మృతి చెందాడని వైద్యులు ధ్రువీకరించారు.

ఎస్‌వియూ పాలక మండలి సమావేశం

పలు అభివృద్ధి అంశాలకు ఆమోదం

ప్రజాశక్తి - క్యాంపస్ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశ్వ విద్యాలయాల ఉపకులపతులు మూకుమ్మడి రాజీనామాల అనంతరం ఇన్‌ఛార్జిల ఉపకులపతుల నియామకం తర్వాత గత పాలకమండలి సభ్యులతో మొదటిసారి పాలక మండలి సమావేశం ఎస్‌వియూ పరిపాలన భవనంలోని వీసీ ఛాంబర్లో శనివారం నిర్వహించారు. పలు అభివృద్ధి అంశాల ప్రధాన అజెండాగా సాగిన పాలక మండలి సమావేశంలో అవసాన దశలో వున్న పలు బిల్డింగ్ నిర్మాణాలకు, నూతన బిల్డింగ్ నిర్మాణాలకు నిధులు కేటాయిస్తూ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఉపకులపతి కార్యాలయంలో పాలకమండలి సమావేశానికి అధ్యక్షులుగా ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు వ్యవహరించారు.

పాలక మండలిలో చర్చించిన అంశాలు

ఎస్వీయూలోని మైక్రో బయాలజీ బిల్డింగ్ నిర్మాణానికి రూ.1.02 కోట్లు నిధులకు ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. ఎస్వీయూలోని ఫార్మసీ బిల్డింగ్ నిర్మాణానికి 2.8 కోట్ల రూపాయలకు పాలకమండలి ఆమోదం లభించింది. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (నీలిట్) విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయడానికి పాలకమండలి ఆమోదం తెలిపింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న క్యాంపస్ పాఠశాలలో విద్యార్థుల టాయిలెట్స్‌కు రూ.76.80 లక్షలు కేటాయించడానికి ఆమోదం లభించింది. ఎస్వీయూ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లోని నాలుగు అంతస్తుల టాయిలెట్ల కోసం 85 లక్షల రూపాయల మంజూరుకు పాలకమండలి ఆమోదం ఇచ్చింది. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో వివిధ విభాగాలలో ప్రమోషన్లకు పాలకమండలి ఆమోదం ఇచ్చింది. ఎస్వీయూ దూరవిద్య విభాగంలో స్టడీ మెటీరియల్ కు సంబంధించిన ప్రింటింగ్ పెండింగ్ బిల్లులకు పాలకమండలి ఆమోదం లభించింది. ఎస్వీయూకు అనుబంధంగా ఉన్న మూడు టిటిడి అనుబంధ కళాశాలలకు, నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, చిత్తూరు పివికేఎన్ కళాశాలకు అటానమస్ సౌకర్యం కల్పించడానికి పాలక మండలి ఆమోదం తెలిపింది. ఎస్వీయూ దూరవిద్య విభాగం పేరును ఇకనుంచి 'సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్‌లైన్ లెర్నింగ్' గా మార్చుతూ ఆమోదం తెలిపారు. దూరవిద్యలో చదివే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆన్‌లైను ద్వారా అందించనున్నట్లు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి ఛైర్మన్ ఆచార్య కె రామ్మోహన్ రావు, ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం భూపతి నాయుడు, పాలక మండలి సభ్యులు ఆచార్య సుగుణమ్మ , ఆచార్య పద్మనాభం, ఆచార్య కోలా మంజుల, డాక్టర్ మొహిద్దీన్ బాష, నారాయణ బాబు హాజరయ్యారు. ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, ఆచార్య సుమకిరణ్ , ప్రభుత్వ ఆర్థిక శాఖ విభాగం నుండి డిప్యూటీ సెక్రటరీ ఆదినారాయణ ఆన్‌లైన్‌లో హాజరయ్యారు.

ఎస్‌వియూ పాలక మండలి సమావేశంలో అభివృద్ధి అంశాలపై చర్చిస్తున్న దృశ్యం

శనీశ్వరస్వామి మండపానికి బంగారు తాపడం

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనీశ్వరస్వామి మండపానికి హైదరాబాదుకు చెందిన మనోజ్, మహేష్ రెడ్డి అనే భక్తులు బంగారు తాపడం చేయించారు. శనీశ్వరస్వామికి తోరణం, పీఠం, పలు రకాల పూజా సామగ్రి అందించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చేతుల మీదుగా శనివారం ఈ బంగారు తాపడం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాదు భక్తులు అందించిన ఈ బంగారు తాపడం, తోరణం, పూజా సామగ్రి విలువ సుమారు రూ.కోటి ఉంటుందని ఆలయ అధికారులు అంచనా వేశారు. ఈ బంగారు తాపడం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ వీఎస్ఎన్ మూర్తి, ఆలయ అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నేడు 'ఘంటసాల బయోపిక్ బెనిఫిట్ షో'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రముఖ సంగీత గాయకుడు ఘంటసాల జీవిత చరిత్రపై రూపొందించిన 'ఘంటసాల ది గ్రేట్' చిత్రాన్ని ఆదివారం తిరుపతిలోని దేవేంద్ర థియేటర్లో బెనిఫిట్ షో ప్రదర్శిస్తున్నామని చిత్ర నిర్మాత, దర్శకులు సిహెచ్ రామారావు తెలిపారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఘంటసాల బయోపిక్‌ను ఎంతో కష్టంతో, చాలా మంది సహకారంతో చిత్రాన్ని నిర్మించామన్నారు. డిసెంబర్ 4వ తేదీ అన్ని థియేటర్లలో ఈ చిత్రాన్ని రిలీజ్ చేస్తున్నామని, తిరుమల, తిరుపతితో ఆయనకు ఉన్న అనుబంధం దృష్ట్యా చిత్రాన్ని బెనిఫిట్ షో ప్రదర్శిస్తున్నామని ఘంటసాల అభిమానులు, ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆరే క్రిష్ణ సంగీత దర్శకుడు కోట ఆదిశేషు, ఎంఎం రత్నం పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అన్నదానం

అన్నదానం చేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి -సత్యవేడు: సత్యవేడు మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ ఎదుట వున్న సిఐటియు అనుబంధ కార్మిక సంఘమైన శ్రీ సరస్వతి ఆటో కార్మిక సంఘం సభ్యులు శనివారం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మెలుగు రమేష్ అధ్యక్షతన అన్నదానం నిర్వహించారు. ఆ సంఘ కార్యదర్శి పళని మాట్లాడుతూ ఆటో కార్మికులకు ప్రజలే ప్రధానమైన ఆధారమని తమను ఆదరించే ప్రజలకు శనివారాన్ని పురస్కరించుకొని అన్నదానం నిర్వహిస్తున్నామని సూచించారు. మెలుగు రమేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతోందని, ఇది మూడవ సంవత్సరం అని, ఇది ఇలాగే ముందుకు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షులు పన్నీరు, ఉపాధ్యక్షులు అన్బు పళని, బాబు, షణ్ముగం, మురుగయ్య, మోహన్, మునిరత్నం, మూర్తి, మోహన్, ఎల్లయ్య, వెంకటేశ్వర్లు, ఇబ్రహం, రమేష్, అన్బు, స్టీఫెన్ , విజయ్ పాల్గొన్నారు.

'అనుభవం ఉన్న వారిని నియమించాలి'

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో అనుభవం ఉన్న వారిని నియామించాలి అని రాష్ట్రీయ బ్రాహ్మణ ఫ్రంట్ జాతీయ కన్వీనర్ సాయిస్వామి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో క్రమబద్ధంగా కైంకర్యాలు జరగడం లేదని, నేడు ఆలయాల్లో జరుగుతున్న తప్పిదాలు అనుభవం ఉన్నవారు ట్రస్ట్ బోర్డుల్లో లేకపోవడం వల్లే జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు ఈ విషయాలను పరిగణలోకి తీసుకొని ట్రస్ట్ బోర్డుల్లో అనుభవం కలిగిన వారిని గుర్తించి నియమించాలని కోరారు. ఈ సమావేశంలో జయచంద్ర, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

'ఆది శంకర'లో డిఎస్ఎస్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు సమీపంలోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలలో డిఎస్ఎస్ ల్యాబ్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కళాశాల విద్యార్థులు మంచి ఉపాధి అవకాశాలు పొందాలనే ఉద్దేశంతో అనేక మల్టీ నేషనల్ కంపెనీల సహకారంతో డిజిటల్ స్మైల్ సిస్టం వారి ల్యాబ్‌ను కళాశాలలో ఏర్పాటు చేశామని ఆదిశంకర గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫౌండర్ వంకీ పెంచలయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ తమ కళాశా లలో చదివే ప్రతి విద్యార్థినివిద్యార్థికి మంచి ఉపాధి అవకాశాలు లభించాలని అనేక మల్టీ నేషనల్ కంపెనీలతో తాము ఎంఒయు చేసుకున్నామని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు విద్యార్థులలో స్కిల్స్ అభివృద్ధి పరిచేందుకు అవసరమైన అన్ని సదు పాయాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో డిఎస్ఎస్ ల్యాబ్ ఏర్పాటు చేశామని దీంతో విద్యార్థులు నైపుణ్యాలను మరింత పెంపొందించుకునేందుకు వీలుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల హెచ్‌వోడీలు, కంపెనీ ప్రతినిధులు, కళాశాల ఏవో రామయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆదిశంకర గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ ఫౌండర్ వంకీ పెంచలయ్య

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి- రామచంద్రాపురం : రామచంద్రాపురం మండలం నెత్తకుప్పం పంచాయతీకి టిడిపి అభిమాని ఎన్ గోపి ఇటీవల నెత్తకుప్పం గంగ జాతరలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. శనివారం సాయంత్రం నెత్తకుప్పం టిడిపి కార్యాలయంలో గోపి చిత్రపటానికి ఎమ్మెల్యే పులివర్తి నాని పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం మృతుడు భార్య ఈశ్వరికి 3 లక్షల 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తానని భరోసా కల్పించారు. పార్టీ మీ కుటుంబానికి అండగా ఉం టుందని ఆమెకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో ఎం తిరుమలరెడ్డి, ఎన్ చిన్న బాబు, జయచంద్ర నాయుడు, జెడి జగన్, అయ్యా చిరంజీవి, ఉమ్మడి కూటమి పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొ న్నారు.

బాధిత కుటుంబానికి చెక్ అందిస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టాలి: ఎస్ఐ

ప్రజాశక్తి -బుచ్చినాయుడు కండ్రిగ: మత్తుకు బానిసైతే జీవితం నాశనం అవుతుందని, డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు యువత ముందుకు రావాలని ఎస్ఐ విశ్వనాథ నాయుడు పిలుపు నిచ్చారు. శనివారం ఆయన బిఎన్ కండ్రిగ జడ్‌పి ఉన్నత పాఠశాల ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో డ్రగ్స్ ఫ్రీ ఇండియా అనే అంశంపై విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తుకు బానిసైతే జీవితం, కుటుంబాలు నాశనం అవుతాయని, మత్తు పదార్థాలు వాడటం చట్ట రీత్యా నేరమని తెలిపారు. డ్రగ్స్ వినియోగించినా, విక్రయించినా పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎస్ఐ విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్, టీవీలకు దూరంగా ఉండాలని, సెల్ ఫోన్ గేమ్స్ అలవాటు పడితే చదువు రాదని, జీవితం నాశనం అవు తుందన్నారు. చదువు తోనే సమాజంలో ఉన్నత స్థానం వస్తుందని, పేదరికం దూరం అవు తుందని తెలిపారు. చేడు స్నేహాలు, చేడు అలవాట్లకు బానిసలు కావద్దని, విద్యార్థి దశలో చాలా జాగ్రత్తగా వ్యవహరించి, మంచి వ్యక్తిత్వాన్ని అలవచు కోవాలన్నారు. విద్యార్థినులు మాయమాటలు నమ్మి మోస పోకూడదని, సమస్యలుంటే తమ దృష్టికి తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ విశ్వనాథనాయుడు

విద్యార్థినులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని ప్రభుత్వ బిసి బాలికల సంక్షేమ గృహంలో వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు ప్రదానం చేశారు. తిరుపతి పరిధిలోని ప్రభుత్వ బిసి బాలికల సంక్షేమ గృహంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా గృహ ఆవరణలో బిసి సంక్షేమ సంఘం నాయకులు జల్లి మధుసూదన్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిణి జ్యోత్స్న ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జల్లి మధుసూదన్ మాట్లాడుతూ బాలికలు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు వక్తృత్వపు పోటీలు నిర్వహించి గెలుపొందిన బాలికలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ డబ్ల్యు ఓ రాధారాణి పాల్గొన్నారు.

టీకాలతోనే వ్యాధులు దూరం

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: వ్యాధి నిరోధక టీకాలతోనే వ్యాధులు దూరం అవుతాయని వైద్యాధికారులు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య అధికారి డిఎన్ వెంకటేశ్వర్లు వెస్ట్ వరవత్తూరు, వేణుగోపాలపురం యానాది కాలనీలో గర్భిణులకు, చంటి బిడ్డల తల్లులకు వ్యాధి నిరోధక టీకాలపై శనివారం అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణికి కాన్పు సమయంలో ధనుర్వాతం రాకుండా రెండు టీకాలు వేయించుకోవాలని సూచించారు.

మాజీ మంత్రిని కలిసిన వైసిపి నేత

మాజీ మంత్రిని కలిసిన వైసిపి నాయకుడు సాయిప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి -కోట : గూడూరు నియోజకవర్గ వైసీపీ యూత్ అధ్యక్షుడు చిల్లకూరు సాయిప్రసాద్ రెడ్డి శనివారం తిరుపతిలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల పొలిటికల్ అడ్వయిజర్ మెంబర్‌గా నియమితులైన మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. వైసిపిని ప్రజల్లోకి ఎలా ముందుకు తీసుకు వెళ్లాలి? అని పలు అంశాలపై చర్చించారు.

సంక్షేమం.. అభివృద్ధే లక్ష్యం: టిడిపి

పుత్తూరులో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : కూటమి ప్రజా ప్రభుత్వ పాలన ఎంతో అభివృద్ధి దిశగా సాగుతోందని వందరోజుల పాలన బాగుందని మాజీ ఎంపీపీ, చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవ య్య పేర్కొన్నారు. పుత్తూరు రూరల్ మండలంలోని తడుకు పంచాయతీలో మాజీ ఎంపీపీ గంజి మాధవయ్య టిడిపి నాయకులతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తడుకు సర్పంచ్ బొబ్బిలి వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ ఆది మందడి, మోహన్, శంకర్, మోహన్ రాయల్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడుకండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీలో ఎంపీడీవో త్రివిక్రమరావు, పంచాయతీ కార్యదర్శి ఇందిర, టిడిపి మండల అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో శనివారం ఉదయం కూటమి నాయకులతో కలిసి ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని సచివాలయాల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తిలో శనివారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలోని 12వ వార్డు గాంధీవీధిలో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పర్యటించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఎన్డీయే కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో అమలు చేసిన పథకాలు గురించి ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో పెంచల కిషోర్, ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, మున్సిపల్ ఇన్‌ఛార్జి కమిషనరు లలిత, టీడీపీ పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మాజీ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ చెంచయ్య నాయుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు గుమ్మడిపూడి దశరథాచారి, గాలి చలపతి నాయుడు, ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు కాసరం రమేష్, మాజీ కౌన్సిలరు రేణుకా దేవి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సుబ్బయ్య పాల్గొన్నారు.

వాకాడు: మండలంలోని బాల్ రెడ్డి పాలెంలో శనివారం ఉదయం వరద తాకిడికి దెబ్బతిన్న స్వర్ణముఖి పోర్లు కట్టను నిర్మాణానికి శనివారం పాశిం సునీల్ కుమార్ భూమిపూజ నిర్వహించారు. మండల అధ్యక్షులు మధు రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోటి 70 లక్షలతో చేపట్టిన స్వర్ణముఖి పొర్లు కట్ట నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, విజయకుమార్ రెడ్డి, మండల అధ్యక్షులు మధు రెడ్డి, బాల్‌రెడ్డిపాలెం టిడిపి నాయకులు రమణారెడ్డి, జనసేన నాయకులు శివకుమార్, అరుణ్ , మాజీ జడ్పిటిసి ప్రమీలమ్మ, మహిళా అధ్యక్షురాలు సునీతమ్మ కుంచం దయాకర్, కోట సీనయ్య పాల్గొన్నారు.


తిరుపతి మంగళంలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, ఎమ్మెల్యే నాని

వెంకటగిరి రూరల్: తిరుపతి జిల్లా వెంకటగిరి మండలం లోని జంగాలపల్లి గ్రామ పంచాయతీలో శనివారంఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కోటేశ్వరరావు, ఆ గ్రామ నాయకులు శివరాత్రి మురళి, అధికారులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో శనివారం ఇంటింటికీ వెళ్లి వంద రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు గురించి వివరించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. త్వరలో చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమిది ప్రజలు మెచ్చిన ప్రభుత్వమని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు సుబ్రహ్మణ్యం (బుజ్జి), సచివాలయ అడ్మిన్ షేక్ ముబారక్, సెక్రటరీలు మౌనిక, శ్రావణి, ముని రాజేశ్వరి, రాజేంద్ర, ఏఎన్ఎం పావని, టిడిపి నాయకులు పూల శేఖర్, షేక్ సులేమాన్,శివ కుమార్, తేజ, మునిబాబు, కేశవ పాల్గొన్నారు.

రామచంద్రాపురం: మండలంలోని కొత్త వేప కుప్పం, కూనేపల్లి ఆదిఆంధ్రవాడలో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, కేశవులు నాయుడు, నరసింహారెడ్డి, త్యాగరాజులు, జెడి జగన్, సోము రాయల్, హరి రాయల్, జనార్ధన్ నాయుడు, కృష్ణారెడ్డి, చిన్న స్వామి రెడ్డి, బట్టి పురుషోత్తం, స్థానిక సర్పంచ్ విమాల్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దారు వెంకటరమణ, ఎస్ఐ రామాంజనేయులు, నాయకులు పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): మంగళం పరిధిలోని మంగళం పంచాయతీ-2లో ఎమ్మెల్యే పులివర్తి నాని ఆధ్వర్యంలో ప్రజా వేదికను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి,, ఎంపిడిఓ రమేష్, తిరుపతి అర్బన్, రూరల్ తహశీల్దార్లు భాగ్యలక్ష్మి, రామాంజనేయులు, టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్రెడ్డి, డాలర్స్ దివాకర్ రెడ్డి, బడి సుధాయాదవ్, మధు, గోవిందరాజులు, సురేష్ నాయుడు, గోపినాధ్, బాస్కర్ రెడ్డి, చెన్నరాయప్ప, రెడ్డిబాబు పాల్గొన్నారు.

ఓజిలి: మండల పరిధిలోని మానమాలలో టిడిపి మండల అధ్యక్షుడు విజయకుమార్ నాయుడు, ప్రధాన కార్యదర్శి నిరంజన్ , ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసు రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ , నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం హాజర య్యారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు పద్మావతి , ఎంపీడీవో రజనీకాంత్, కనుమూరు గోపాల్ రెడ్డి, కంకణాల ప్రసాద్ నాయుడు , పాడి వెంకటసుబ్బయ్య , పాదర్తి ప్రకాష్ నాయుడు, బచ్చల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

ట్రాఫిక్ రద్దీని నియంత్రించాలి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట: శ్రీహరికోట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను నియంత్రించాలని ఇన్‌ఛార్జ్ కమిషనర్‌శాంతికి వినతిపత్రం అందించారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, SRI KALAHASTI
OEP No. 1 of 2024
OS No.90 of 2015

Between
R K. Pushpavathi ...**Decree Holder**
And
P.Balasubramanyam ...**Judgement debtor**

NOTICE TO THE JUDGEMENT DEBTOR U/O 21 RULE 22 CPC

To,
P.Balasubramanyam S/o Venkataswamy Naidu, D.No 1-61/A, Vemuru village & post, Tirupati Rural Mandal, Tirupati District.

Sir

Please take notice that the decree holder has filed the above E.P. for execution of sale deed as per the terms of the decree and the above case stand posted to 15-10-2024 for your appearance, You shall appear on that day at 10-30AM either in person or through an advocate to file your objections if any, if you fail to do so the case will be decided in your absence.

PALLIPATTU MANI,
Advocate, Tirupati
Cell No.9491273119